


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం | 21 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08

## సాగు నీళ్లు విడవడానికి

# ఆంక్షలా ?

### మేము ప్రాజెక్టులు నిర్మిస్తే మీరు కాలువల మట్టి కూడా తీయరా?

### నీళ్ల కోసం మరో ఉద్యమం తప్పదు

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక, అక్షిత ప్రతినిధి : ప్రాజెక్టుల నిర్మాణం కోసం త్యాగం చేసిన ప్రాంతం మాది.. ఎందరో త్యాగాల పునాదుల మీద కెసిఆర్ ఆకుంఠత దీక్ష తో ప్రాజెక్టుల నిర్మించుకొని నీళ్లు విడుదల చేసుకున్నాం..ఈ త్యాగాల గడ్డ కు ఎమ్మెల్యే హోదాలో నేడు నీళ్లు విడుదల చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూర్ -అనాజీపూర్ శివారులో 13డి కాలువలో ..మిగతా 2లో

## క్రీడలతో

# మానసిక ఉల్లాసం

### క్రీడలకు సముచిత స్థానం

### మక్తల్ లో సీఎం కప్ సెకండ్ ఎడిషన్

### రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభం



మక్తల్, అక్షిత ప్రతినిధి : కబడ్డీ పోటీలను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు.నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో సీఎం కప్ కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కబడ్డీ పోటీలు 20వ తేదీ నుండి ప్రారంభం అయి నాలుగు రోజుల పాటు ఈ కబడ్డీ పోటీలు జరగనున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి వచ్చిన 60 జట్లు ఈ పోటీల్లో తలపడనున్నాయి.గ్రౌండ్ లో మంత్రి ..మిగతా 2లో

## అనుమతి ఒక్కటే


# నడిపేది ఎన్నో?

### లక్షల్లో ఫీజులు దండుకుంటున్న కాలేజీలు

### అవని, ప్రతిభ జూ.కాలేజీలకు నిబంధనలు వర్తించవా?

హనుమకొండ, అక్షిత ప్రతినిధి: ఒక్క కళాశాలకు అనుమతి పొంది బ్రాంచీల పేరుతో రెండు, మూడు చోట్ల నడుపుతూ లక్షల్లో ఫీజులు దండుకుంటుండ్రు. కాసుల కక్కుత్తితో అధికారులు ప్రేక్షక పాత్ర.హనుమకొండ నడి ఒడ్డున ఉన్నటువంటి ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఇష్టా రాజ్యాంగ కొనసాగుతున్నాయి. విద్యాశాఖ అంతర్గత సహకారంతో అనుమతులు లేకపోయినా కళాశాలలూ కొనసాగిస్తున్నారు.పూర్తి స్థాయిలో అనుమతులూ లేకపోయినా యమదర్జాగా కళాశాలలు నడుపుతున్నారానే ప్రచారం హనుమకొండలో జరుగుతున్నది. ఒకే అనుమతి తీసుకొని, రెండు మూడు చోట్ల బ్రాంచీలు ఏర్పాటు చేసుకున్నారు. అడ్డగోలుగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వున్నాయి. ఇంటర్ మీడియట్ విద్యార్థులకు సంవత్సరానికి కాలేజీ ఫీజు, దోబి, హాస్టల్ అకామిడీషన్ పేరుతో ఒక్క విద్యార్థి వద్ద నన్ ఏసీ సుమారు 90 వేల రూపాయలు, ఏసీ సౌకర్యం ఉంటే సుమారు 1 లక్ష రూ.నుండి 1.లక్ష 20 వే రూపాయలు సంపాదిస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల వాదన వినిపిస్తుంది. ఇలా విద్యార్థుల వద్ద విద్య పేరుతో ..మిగతా 2లో




# ప్రజల ఆశలు వమ్ము చేయొద్దు



### గెలిచినోల్లంతా అభివృద్ధికి అంకితం

### ఎమ్మెల్యేగా నేను మీ వెంటే ఉంటాను

### కౌన్సిలర్లకు ఎమ్మెల్యే హామీ

### పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పని చేయండి

### నూతన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశా నిర్దేశం..

### బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : పార్టీ ఏదైనప్పటికీ గెలిచిన వారందరూ సమర్థులే.. పార్టీలకు అతీతంగా పనిచేయండి... యువకుల సంఖ్య ఎక్కువగా ఉంది.. మీ యువశక్తిని చాటండి.. షాద్నగర్ను ఆదర్శంగా తీర్చిదిద్దండి.. ఎమ్మెల్యేగా నేను మీ వెన్నంటే ఉంటాను.. షాద్ నగర్ ..మిగతా 2లో



## క్రీడలతో మానసిక ఉల్లాసం





**మొదటి పేజీ తరువాయి...**

డాక్టర్ వాకిటి శ్రీహరి క్రీడాకారులతో కబడ్డీ ఆడి లాంచనంగా ఈ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభ సభలో మాట్లాడుతూ మక్తల్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేస్తున్నానని, నేను నా చిన్న తనంలో ఇక్కడే ఈ మట్టిలో పాటలు ఆడేవాళ్ళమనీ. ఈ మట్టిలో ఆడిన వ్యక్తిగా ఇక్కడ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించుకోవడం గర్వంగా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి క్రీడలను మక్తల్ కు తీసుకొచ్చామని, మక్తల్ లో 25 కోట్లతో స్టేడియం ను త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు ఆటలో నైపుణ్యం ప్రదర్శించాలని తద్వారా జాతీయ స్థాయికి సెలెక్ట్ కాగలుగుతారనీ. జాతీయ స్థాయిలో ఆడితే క్రీడాకారులకు సంబంధించిన ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందనీ. గ్రామీణ స్థాయి క్రీడా కారులను వెలికితేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చింది. బడ్జెట్ లో ఈ సారి స్పోర్ట్స్ కు అధిక నిధులు కేటాయించబోతున్నామని వారు తెలియజేశారు. గ్లోబల్ సమ్మిట్ లో క్రీడా శాఖకి 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు 3 కోట్ల రూపాయల పారితోషికం ఇస్తున్నాము. కబడ్డీ క్రీడ మట్టి వాసన నుండి పుట్టిన క్రీడ, క్రీడాకారుల కోసం గచ్చిబౌలి లో 25 కోట్లతో హాస్పిటల్ కూడా నిర్మించబోతున్నానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ వినీత్ రాజ్, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, వైస్ చైర్ పర్సన్ శైవీ రెడ్డి, మక్తల్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ రాధా లక్ష్మా రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి ఒక్కటే నడిపేది ఎన్నో?



**మొదటి పేజీ తరువాయి...**

వ్యాపారం చేస్తూ లక్షలు గతిస్తున్నారు అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలతొ పనిలేకుండా పూర్తి స్థాయి లో అనుమతులు తీసుకోకుండా కళాశాలలు నడిపించడం ఏంటని నగర ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్య వ్యవస్థను తమ అధీనంలోకి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నడిపిస్తున్నా యాజమాన్యల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నరు.

# ప్రజల ఆశలు వమ్ము చేయొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ కొత్త చైర్మన్ గా అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ గా అందె మోహన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నూతన చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి ఇండిపెండెంట్ పార్టీల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు, నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ గెలిపించిన ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పనిచేసే తమదైన ముద్రవేయాలని అప్పుడే గెలిచినవారు సమర్థులు అవుతారని సూచించారు. బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలతో అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే దిశగా బాధ్యతగా ఉండాలని హితవు చెప్పారు. కౌన్సిలర్లు అందరూ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. గెలిచిన చైర్మన్ నుండి కౌన్సిలర్ దాకా అందరూ ప్రజలకు అణిగిమనిగి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా తాను నిరంతరం కౌన్సిలర్లకు అండగా ఉంటానని, పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని వెల్లడించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయంలో కౌన్సిలర్లకు తన సహకారాన్ని అందిస్తాడని ఆయన స్పష్టం చేశారు. రెండు పార్టీల్లో యువకులే ఉన్నారని, సమర్థవంతంగా





పనిచేసే షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది యువసత్తాను చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**సీఎం మెచ్చారు.. అడిగింది ఇస్తారు..**

మున్సిపాలిటీ ఎన్నికల్లో షాద్ నగర్ గెలిచిన సంగతి చెప్పగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషపడ్డారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వెంటనే హెచ్ఎండిఏ కమిషనర్ తో మాట్లాడి షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఏం కావాలన్నా చేయాలని సూచించారని తెలిపారు. దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుందామని కౌన్సిలర్లకు వెల్లడించారు. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలు ఏవైనా ప్రజలు మాత్రం సమర్థులనే ఎన్నుకున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామసుందర్ రెడ్డి తదితరులను ఆయన అభినందించారు. కౌన్సిలర్లు పాలన బాగుండేలా, అవినీతి రహితంగా పాలించాలని సూచించారు. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎప్పుడు పనిచేసేందుకు సంసిద్ధులై ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మున్సిపల్ కౌన్సిలర్లకు పాలకవర్గానికి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**అభినందనల సన్మానాల వెల్లువ**

షాద్ నగర్ మున్సిపల్ కొత్త పాలకవర్గం కొలువుదీరిన వేళ వారికి అభినందనలు సన్మాన సత్కారాలు భారీ ఎత్తున జరిగాయి. ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల, శివశంకర్ గౌడ్ రఘునాయక్ మహమ్మద్ అలీ ఖాన్ ఇంకా పార్టీ క్యాడర్ పుర ప్రముఖులు హాజరై వారికి అభినందనలు తెలుపుతూ శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ వైస్ చైర్మన్ తమ సతీమణులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. కౌన్సిలర్లు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కౌన్సిలర్లు తదితర పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టడంతో ఆనందం వ్యక్తం చేశారు

# సాగు నీళ్లు విడవడానికి ఆంక్షలా ?

**మొదటి పేజీ తరువాయి...**

గోదావరి జలాలకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నియోజకవర్గం పరిధిలో సాగు నీరు అందించే 13డి (రామాయంపేట)కాలువ నుండి నీళ్లు విడుదల చేస్తామంటే రాత్రి నుండి కలెక్టర్ కార్యాలయం నుండి,ఏసీపీ, నీటి పారుదల శాఖ నుండి అధికారులు ఫోన్ లు చేసి రాజకీయ ఒత్తిడి ఉందని కార్యక్రమం ను అడ్డుకొని వారే విడుదల చేశారన్నారు..

కేసిఆర్ హయాంలో తాము ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కాలువలలో పూడిక కూడా తీయడం లేదని విమర్శించారు. నీళ్లు వొస్తాయనే ఆశతో రైతులు సాగుచేసుకుంటే కాలువ నుండా పూడిక ఉండటంతో రైతులు తలా కొంత వేసుకొని పూడిక తీసుకోవడం జరిగిందన్నారు.

రెండున్నర ఏళ్లుగా సిద్దిపేట జిల్లా సాగునీటి సమస్యలపై సమీక్ష నిర్వహించని భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్త



మంత్రిగా మిగిలిపోయాడన్నా. రెండేళ్లుగా ఉప కాలువలు నిర్మించాలని అసెంబ్లీ సాక్షి గా గళ మెత్తనా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. దుబ్బాక అంటేనే వ్యవసాయ నియోజకవర్గమని ఇక్కడ ప్రతి ఎకరాకు సాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉప కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ, పరిహారం, నిర్మాణం అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కెసిఆర్ హయాంలో ఇర్కోడు ఎత్తి పోతల ప్రాజెక్ట్ కు రూ. 111 కోట్లు మంజూరు అయినప్పటికీ ఇర్కోడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నత్త నడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు..అలాగే నియోజకవర్గం లోని ఉప కాలువలు పూర్తి చేసి రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం తరహా మరో ఉద్యమం నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం మంతూర్ స్థానిక సర్పంచ్ పర్వేజ్,అనాజీపూర్

సోమని నిర్మల ఇస్తారీ,గాజుల పల్లి సర్పంచ్ పంజా స్వామి. ఇరిగేషన్ డీఈ దిప్తి,ఏఈ సుమన్, సైడ్ ఇంజనీర్ సందీప్,బీఆర్ఎస్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్,వెంకట్ రెడ్డి,ఇప్ప దయాకర్,

బార్గవ్, లింగం, తౌట కమాలకర్ రెడ్డి,

వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు..

**ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న పరీక్షలు**

**సిఎస్డివోల నియామకం పూర్తి....**

**సూర్యాపేట జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి**

**అవగాహన కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ వెల్లడి**

**పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామన్న డిఐఈఓ భానునాయక్**




**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించ నున్నామని ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ వెల్లడించారు.శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిఐఈఓ భాను నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సిఎస్డివోల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ ఏడాది జరిగే పరీక్షలకు గత మూడు నెలలుగా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకున్నామని,ప్రతి కళాశాలలో అధ్యయన తరగతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాన్ని ప్రకారం ప్రతి కళాశాలలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులు ఎప్పుడు కూడా అసౌకర్యానికి గురి కాకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్మెంట్ల ఆఫీసర్ లతో పాటు ప్రైవేట్ జూనియర్ కళాశాల సెంటర్లలో ఏసిఎస్లను నియమించినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలను మానిటరింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.పరీక్ష కేంద్రాలలో ఉన్న సీసీ కెమెరాలకు అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎక్కడ అవకతవకలు జరిగిన కమాండ్ కంట్రోల్ నుంచి మానిటరింగ్ చేస్తామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా 13 ఒకేషనల్ సెంటర్లు ఏర్పాటు చేయగా అందులో మూడు ప్రత్యేక సెంటర్లు ఉన్నాయని వివరించారు.అందుకు అనుగుణంగా అనుభవం ఉన్న అధ్యాపకులను నియమించినట్టు వివరించారు.

**సీనియర్ అధ్యాపకులు బోర్డు నుంచే నియామకం...**

ఈ ఏడాది జరగనున్న పరీక్షలకు అనుభవజ్ఞులైన సీనియారిటీ అధ్యాపకులను బోర్డు నుంచే నియమించినట్లు డిఐఈఓ భాను నాయక్ తెలిపారు.సీఐఆర్టి ప్రకారం జాబితాలను బోర్డుకి పంపించగా రాండా డిమైజేషన్ లో అధ్యాపకులకు డ్యూటీలు వేశారని పేర్కొన్నారు.శుక్రవారం నుంచే నియమించబడిన ఉద్యోగులు వారి వారి డ్యూటీలో జాయిన్ కావాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చైర్మన్ గా,ఆర్డీవోలు,తాసిల్దార్లు, ఎంపీడీవోలు నిరంతరం పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తారని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా సీనియర్ అద్యాపకుల బృందం ఇద్దరు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామన్నారు. సిఎస్డివోలుగా నియమింపబడిన అధ్యాపకులు పోలీస్ స్టేషన్ కి వెళ్లి విధిగా పేపర్లు తీసుకు రావడం, పరీక్షలు పూర్తయిన తర్వాత మళ్లీ పోస్ట్ ఆఫీస్ లో డిపార్ట్ చేయడం వారి బాధ్యత అన్నారు.ఎలాంటి అవకతవకలు జరిగిన సిఎస్డివోలతో పాటు గదులలో మాల్ ప్రాక్టీస్ నిర్వహిస్తే ఇన్విజిలేటర్లను బాధ్యతలు చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో డిసి సభ్యులు రాజమోహన్,వీడియస్ ప్రసాద్, బల్క్ అధికారి,సీనియర్ ప్రిన్సిపల్ పెరుమాళ్ళ యాదయ్య,సీనియర్ ప్రిన్సిపల్ విజయ నాయక్ లతో పాటు ప్రిన్సిపాల్ మారం హరిప్రసాద్, మృత్యుంజయ,,లైన్స్ కార్డ్ సభ్యులు మద్దిమడుగు సైదులు,గుంటుపల్లి శీను తదితరులు మాట్లాడారు.



# సెక్యూరిటీ టెండర్లలో నిబంధనల ఉల్లంఘన

**సీపీఐ ఆరోపణలు**

**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** మందమర్రి ఏరియాలో 90 మంది అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల కేటాయింపుకు నిర్వహించిన టెండర్లలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని సీపీఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెరా దుర్గ రాజ్ ఆరోపించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అర్హత లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మాధవ్ సెక్యూరిటీ సర్వీస్, తిరంగ సెక్యూరిటీ అండ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ సంస్థలకు సరైన ధృవీకరణ




పత్రాలు లేవని పేర్కొన్నారు.అధికార పార్టీకి చెందిన కొంతమంది మంత్రులు, నేతల అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫైళ్లను వేగంగా కదిలిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎల్-1 కాంట్రాక్టర్ టెండర్ డ్రా పద్ధతిలో ఎంపికైన తర్వాత హోమ్ డిపార్ట్మెంట్కు సంబంధించిన పసరా లైసెన్స్ను ఒక్క రోజులోనే సృష్టించి సమర్పించారని ఆరోపించారు.అదేవిధంగా వర్క్ ఆర్డర్ తేదీలు, జీఎస్టీ వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని, ఈఎస్ఐ, పీఎఫ్ బిల్లులు, బ్యాంక్ స్టేట్మెంట్లను నిశితంగా పరిశీలించాలని దుర్గ రాజ్ డిమాండ్ చేశారు. టెండర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బ్యాడ్మింటన్‌లో వరంగల్ ఏసీపీల జోడీకి స్వర్ణం!



**వరంగల్, అక్షిత బ్యూరో:** సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ అధికారులు సత్తా చాటారు. 55 ఏళ్ల గెజిటెడ్ అధికారుల బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ జోడీ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. కోర్టులో పదునైన ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

# జనహితమే కాంగ్రెస్ లక్ష్యం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్, అక్షితబ్యూరో :** జనహితమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింత పురోభివృద్ధికి కృషి చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో శుక్రవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 57 మందికి సీఎంఆర్ఎఫ్, 67 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే వివిధ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.అలాంటప్పుడే ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే వీలుంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 23వ విడుతలో తిమ్మాపూర్ మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు 15,78,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే 67 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద 67,08,772 రూపాయ ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. గతంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సహాయాల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదన్నారు. ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గసికంటి లక్ష్మారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గోగూరి నర్సింహారెడ్డి, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, గుంటి మల్లేశం, ఎలుక రాజు, తమ్మనవేణి రాములు యాదవ్,శ్రీనివాస్ గౌడ్, పోలు రాము, రమేశ్, వినోద్,మామిడి అనిల్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రవీందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది జ్యోతి, రమేశ్, అనిల్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివాజీ శోభాయాత్ర

### పర్లపల్లిలో ఘనంగా శోభాయాత్ర



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను నిర్వహించారు. శివాజీ జయంతి సందర్భంగా పర్లపల్లిలోని శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్ర కన్నుల పండుగ సాగింది. హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు, హిందుత్వమే నినాదంగా , స్వధర్మమే ప్రధానంగా భారత జాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు, భారత జాతిని పుష్కరుల నుండి రక్షించిన ధీరుడు, హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ అని శివాజీ ఉత్సవ సమితి నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లతో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శివాజీ ఉత్సవ సమితి కోరిక మేరకు గ్రామంలో శివాజీ విగ్రహా ఏర్పాటుకు సహకరిస్తామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**మూడుచింతలపల్లి, అక్షిత న్యూస్ :** మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధి లక్ష్మాపూర్ గ్రామంలో యువకుడు శ్రీశైలం యాదవ్ మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మున్సిపల్ చైర్మన్ జాం రవి రూ.10,000 వేలు, 5వ వార్డు కౌన్సిలర్ చిన్న లచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్ రూ.5000 వేలు 3వ వార్డు కౌన్సిలర్ కటికల శ్రీవాణి వైద్యనాథ్ రూ.5000 వేలు యువ నాయకుడు గౌటే గోపాల్ రూ.5000 వేలు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. మృతుని భౌతికాయం వద్ద మౌనం పాటించి తన ఆత్మకు శాంతి కలగాలని అందరి సమక్షంలో కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, రిపోర్టర్ బందెల ప్రభాకర్, యువ నాయకులు అప్పాల సతీష్ యాదవ్,ప్రకాష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ క్యాసారం అశోక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో బండలాగుడు పోటీలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మరియు మండల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణలో జాగ్రత్తలు తప్పనిసరి

### డిఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఏ రమేష్ కుమార్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంట్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను సజావుగా, పారదర్శకంగా మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని డిఇఓ సూచించారు.

శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో పదో తరగతి పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పలు ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రశ్నాపత్రాల రహస్యత మరియు భద్రత, సమయపాలన, సిబ్బంది బాధ్యతలు, పర్యవేక్షణ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ....., ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడా బెంచీలు, శుభ్రమైన మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య సదుపాయాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని హెచ్చరించారు. పరీక్షల గోప్యతను కాపాడటంలో చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు సమయానికి కేంద్రాలకు చేరేలా, సీల్స్ దెబ్బతినకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే పరీక్షల సమయంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులకు తావులేకుండా పర్యవేక్షణ బలపరచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, మొబైల్ ఫోన్ల వినియోగంపై నియంత్రణ వంటి అంశాలపై కూడా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డిఇఓ పిలుపునిచ్చారు. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేసి, జిల్లా స్థాయిలో పదో తరగతి పరీక్షలు ఆదర్శవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల సలిదోన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో కొబ్బరికాయల వేలంపాటకు భారీ స్పందన

### పోటీదారుల మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన వేలం

### కొబ్బరికాయల వేలం 4,20,000 వేలకు కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్



**నాంపల్లి, అక్షిత న్యూస్:** నాంపల్లి మండల కేంద్రంలోని టీపి గౌరారం శివారులో గుట్టమీద వెలసిన ఏకశిల సలిదోన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ ఎండోమెంట్ అధికారుల సమక్షంలో నిర్వహించిన కొబ్బరికాయల వేలంపాట ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. భక్తుల రద్దీ పోటీదారుల హోరాహోరీ బిడ్డింగ్ మధ్య అత్యధిక మెజారిటీతో వేలం ముగిసింది. గత సంవత్సరాల కంటే ఈసారి ఎక్కువ ధరకు కొబ్బరికాయల కాంట్రాక్ట్ దక్కడం విశేషంగా నిలిచింది.

దేవస్థాన అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది కొబ్బరికాయల విక్రయ హక్కుల కోసం పలువురు వ్యాపారులు ముందుకు వచ్చారు. బిడ్డింగ్ ప్రక్రియలో క్షణక్షణం ఉత్కంఠ నెలకొంది. చివరికి అత్యధిక ధరను కోట్ చేసిన టీపి గౌరారం గ్రామానికి చెందిన నెల్లికంటి కృష్ణయ్య అనే వ్యక్తి (4,20,000) నాలుగు లక్షల 20వేల రూపాయల భారీ మెజారిటీతో కాంట్రాక్ట్‌ను సొంతం చేసుకున్నారు. రెండు లక్షల 30 వేల రూపాయలు కార్య నిర్వహణ అధికారి జయరామయ్య ఆలయ చైర్మన్ వొట్టికోటి రవి సమక్షంలో చెల్లించారు మిగతా బకాయి డబ్బు 1,90,000 రూపాయలు స్వామివారి తలంబ్రాలు కళ్యాణం రోజు చెల్లించడానికి నెల్లికంటి కృష్ణయ్య అంగీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భక్తుల సంఖ్య పెరగడం ఉత్సవాల సందర్భంగా కొబ్బరికాయల వినియోగం అధికంగా ఉండడం వల్ల ఈసారి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. దేవస్థానం అభివృద్ధి పనులు భక్తులకు మెరుగైన సదుపాయాల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు వెల్లడించారు. వేలంపాటను పారదర్శకంగా నిర్వహించామని ఎటువంటి వివాదాలకు తావులేకుండా పూర్తి చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. స్థానికులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేవస్థానానికి మరింత ఆదాయం రావడం ఆనందకరమని అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా రాబోయే బ్రహ్మోత్సవాల దృష్ట్యా భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొబ్బరికాయల వేలంపాటలో వచ్చిన అధిక ఆదాయం దేవస్థానం అభివృద్ధికి తోడ్పడనుంది. అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వొట్టి కోటి రవి కమిటీ మెంబర్స్ కడారి వెంకటయ్య, బట్టు రవీందర్ కొమ్ము కోటమ్మ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గ లేంక గురుపాదం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

## హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు కల్పిస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా కోరారు. శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం రైతు వేదికలో హార్టికల్చర్ శాఖ, పతంజలి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై సాంకేతిక గురించి వివరిస్తూ ఎస్సీ, ఎస్టిలకు బిందు సేద్యం సబ్సిడీ 100శాతం, ఒసి బిసిలకు 90శాతం దానితో పాటు మొక్కల పై ఇస్తున్న సబ్సిడీ గురించి మిర్యాలగూడ ఉద్యాన అధికారిణి నసీమా రైతులకు వివరించారు. ప్రతి ఎకరాకు రూ.4,200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందని ఆమె చెప్పారు. రైతులు ప్రభుత్వ సబ్సిడిలను వినియోగించుకొని తక్షణమే పామ్ ఆయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలని ఆమె తెలిపారు. అదేవిధంగా కోరమాండల్, ఇఫ్కో కంపెనే వారు మాట్లాడుతూ నీటిలో కరిగే అడుగుమందు గురించి రైతులకు వివరించారు. నల్గొండ ఆయిల్ పామ్ సొసైటీ ప్రెసిడెంట్ గురువారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మాట్లాడుతూ 10 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న, ఇప్పటికీ 39 నెలల పంటకు ఇటీవల గెలలు ప్రారంభమయ్యాయన్నారు. కూలీల సమస్య ఉండదన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి నష్టం ఉండదని, నీటి వసతి ఉన్న ప్రతి రైతు పామ్ ఆయిల్ పంట వేయాలని తెలిపారు. వరి రైతులు చూపు ఆయిల్ ఫామ్ సాగుకై మల్లిందని పతంజలి డీజీఎమ్ బొల్లంపల్లి యాదగిరి, పతంజలి మేనేజర్ డా మధుసూదన్ రెడ్డి అన్నారు.

ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేస్తే రైతుల ఆర్థిక స్థితిగతులు మెర్గుపడుతాయన్నారు.పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎమ్ బొల్లంపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ.1,50,000 (లక్ష యాభైవేల) నికర ఆదాయం పొందవచ్చని, నాటిన మూడు సంవత్సరాల నుండి కాపు ప్రారంభమై 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, అంతేకాకుండా, అంతర పంటల కోకో, వక్క సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇతర పంటలైన వరి, ప్రత్తి, బత్తాయి కంటే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అధిక ఆదాయం పొందే పంట కేవలం ఆయిల్ పామ్ మాత్రమే అని సూచించారు. అనుముల మండలం కొత్తలూరు గ్రామంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని, రైతులు మొక్కలు నాటుకునే సమయంలో బై బ్యాక్ పాలసీ అగ్రిమెంట్ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పతంజలి కంపెనీ గెలలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. పతంజలి జిల్లా మేనేజర్ డా. మధుసూదన్ రెడ్డి రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. సమావేశంలో తహసీల్దార్ బి. జవహర్లాల్, మండల వ్యవసాయ అధికారి ఋషుయేందిరమణి పాల్గొన్నారు.



### మలకపేట యశోదా హాస్పిటల్ లో అధునాతన వైద్య సదుపాయాలు

# అనుభవజ్ఞులైన నిపుణులతో అత్యవసర సేవలు

ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన 33 సంవత్సరాల శ్రీమతి మరముల్ల ప్రియాంక (భర్త రాంబాబు) 12/06/2025 న వాంతులు విరేచనాలు వంటి లక్షణాలతో కండర బలహీనత వల్ల మలకపేటలో యశోదా హాస్పిటల్ లో చేరారని వెంటనే సమగ్ర రక్తపరీక్షలు బయోకెమికల్ మూల్యాంకనం మరియు బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం మొదట బయట హైపికలేమియా గా గుర్తించి అధునాతన చికిత్స కోసం అడ్మిట్ అయ్యారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చేరిన సమయంలో తీవ్రమైన పోటాషియం లోపం మరియు శారీరక అస్థిరత గమనించబడిందని అన్నారు.తీవ్రమైన ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో చికిత్స చేయకవిత ప్రాణాపాయ స్థితులకు దారితీసే అవకాశం ఉంటుంది.ముఖ్యంగా హైపోకలోమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ వంటి వ్యాధులు మూత్రపిండ సమస్యలు మరియు ఆటోఇమ్యూన్ రుగ్మతలతో కలిసివస్తే నరాల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో




ముందస్తు గుర్తింపు సమగ్ర వైద్య మూల్యాంకనం మరియు బహుళ విభాగాల సమన్వయంతో కూడిన చికిత్స అత్యంత అవసరమన్నారు. హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలిసిస్ మెరుగుదలలో ప్రైమరీ షోన్స్ సిండ్రోమ్ డిస్టల్ రీనల్ ట్యూబ్యులర్ అసిడోసిస్ సెంట్రల్ ఫౌంటైన్ మైలినోలిసిస్ కొత్తగా ప్రారంభమైన సిక్స్ హైపర్కలేమియా సరిచేయబడింది.రోగిని అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షించే విభాగంలో ఉంచి నియంత్రిత విధానంలో పిటాషియం స్థాయిలను సరిచేయడం ఎలక్ట్రోలైట్ సమతుల్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఆకస్మిక మార్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాము. చికిత్సలో భాగంగా తీవ్రమైన హైపోకలేమియా నియంత్రితంగా సరిచేయడం సీల్స్ నియంత్రణకు యాంటీ ఎపిలెప్టిక్ మందులు రీనల్ ట్యూబ్యులర్ ఆసిడోసిస్ కు తగిన చికిత్స ప్రైమరీ షోన్స్ సింద్రోమ్కు ఇమ్యూనోథెరపీ చికిత్స సమయంలో వచ్చిన హైపర్కలేమియాను వెంటనే గుర్తించి సరిచేయడం న్యూరాలజీ నెఫ్రాలజీ రుమటాలజీ క్రిటికల్ కేర్ జనరల్ మెడిసిన్ తదితర విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించము.క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి ఏటాషియం స్థాయిలు స్థిరపడ్డాయి. హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ ప్రాణాపాయ స్థితికి దారితీసి వ్యాధి. తీవ్ర పొటాషియం లోపం వల్ల అకస్మాత్తుగా కండర బలహీనత మరియు శ్వాస సమస్యలు రావచ్చు.ముఖ్యంగా ఆటో ఇమ్యూన్ మూత్రపిండ సంబంధిత కారణాలను గుర్తించడం అత్యంత కీలకం.సకాలంలో ఎలక్ట్రోలైట్ సరిచేయడం మరియు బహుళ విభాగాల సమన్వయం ఈ కేసులో కీలక పాత్ర పోషించాయి అని అన్నారు.ఫలితంగా ఆసుపత్రి చికిత్స సమయంలో రోగి స్థిరంగా కోలుకుని కండర బలం మెరుగుపడి ఎలక్ట్రోలైట్ స్థాయిలు సాధారణ స్థాయికి చేరి 18/06/2025న రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి ఔషధాలు ఆహార నియమాలు మరియు క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చాము.ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలకపేట లో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు అనుభవజ్ఞులైన నిపుణులు 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు.

# పేదలకు అందుబాటులోకి నాణ్యమైన వైద్యం అందించాలి

## శ్రీ లేఖ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్....

### ఎర్నేని కుసుమ బాబు



కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన శ్రీ లేఖ హాస్పిటల్‌ను శుక్రవారం కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు . ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీసా రోహిత్ ఎంబిబిఎస్,ఎండి క్రిటికల్ కేర్ మరియు ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఎంబిబిఎస్, డిజిఓ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు ఇరువురు యువ వైద్యులు కోదాడలో సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్, డాక్టర్ దశరథ,డాక్టర్లు రామారావు, అశోక్, గౌరీనాథ్, ఈ ఎన్ టి ప్రసాద్,కరుణశ్రీ, సురేష్, కొత్తమాసు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమ కెరటం సిరిపురం యాదయ్య

### ములక సురేష్



ఖమ్మం/అక్షిత బ్యూరో : ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష కోసం భగభగమండే మంటలను ఓర్చుకుంటూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ స్వయం పరిపాలన ఆత్మగౌరవం స్వరాష్ట్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలి తెలంగాణ ఉద్యమంలో కెరటంలా ఎగిసి పడిన అమరవీరుడు సిరిపురం యాదయ్య అని తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములక సురేష్ అన్నారు.నేడు సిరిపురపు యాదయ్య 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆయన వర్ధంతిని వేదిక ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ములక సురేష్ మాట్లాడుతూ ఉద్యమం జోరుగా సాగుతున్న రోజులలో నాలుగున్నర కోట్ల ప్రజలు ఏకధాటిగా ఉద్యమిస్తున్న సమయంలో ప్రభుత్వం అణచివేతలకు పాల్పడుతున్న తరుణాన ఈ పరిణామాలను చూసి తట్టుకోలేక యాదయ్య ఏదో ఒకటి చేయాలని తలచి 2010 ఫిబ్రవరి 20న ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపునివ్వగా పోలీసులు తీవ్ర నిర్బంధాన్ని అణిచివేతను కొనసాగిస్తున్న తరుణంలో యాదయ్య ఉస్మానియా యూనివర్సిటీ గేట్ వద్ద పెట్రోల్ బంటిపైన పోసుకొని నిప్పంటించుకుని ఆత్మబలిదానం చేసుకున్నాడని ఈ పరిణామంతో యావత్ తెలంగాణ ఒక్కసారిగా ఎగిసిపడి ఉద్యమం తారస్థాయికి చేరుకుందని ములక సురేష్ అన్నారు.సామాజిక ,ప్రజాస్వామ్య తెలంగాణ సాధన యాదయ్యకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ దశరథరామ్ భాస్కర్ కాసాని నాగేశ్వరరావు వెంకట్ పమ్మి రవి లింగమూర్తి రామారావు బుక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణాంక శాస్త్రంతో విద్యార్థుల్లో సృజనాత్మకత

**రాష్ట్ర ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ బాలభాస్కర్**




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజుల బేసిక్ క్వాంటిటీటివ్ టెక్నిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్షాప్ సంబంధించి చీఫ్ గెస్ట్ తెలంగాణ ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్, ప్రొఫెసర్ పి.బాలభాస్కర్ అన్నారు. రెండో రోజు శుక్రవారం ప్రభుత్వ కెవిఎం డిగ్రీ కళాశాలలో సెమినార్ రెండో రోజు శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్వాంటిటీటివ్ టెక్నిక్స్ కు సంబంధించిన సబ్జెక్టుపైన మరింత మెలకువలను నేర్పించే ఉద్దేశంతో కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం డాక్టర్ గుమ్మడి నరేష్ తలపెట్టిన 3 రోజుల వర్క్షాప్ తో అధ్యాపకుల్లో సృజనాత్మకత పెంచడంతోపాటు అధ్యాపకులు విద్యార్థులకు సులభంగా బోధించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాక క్వాంటిటీ టు మెథడ్స్ అంటే విద్యార్థుల్లో కొంత భయాందోళనలు ఉంటాయన్నారు. వాటిని దూరం చేయడం ఉపాధ్యాయుల యొక్క కర్తవ్యం ముఖ్యంగా ఉపాధ్యాయులు కఠిన తరమైనటువంటి సబ్జెక్టులను సులభతరం చేసి బోధించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తారన్నారు. ట్రైనింగ్ ఇచ్చినట్లయితే విద్యార్థులకు మరింత సౌకర్యంగా పాఠాలు అర్థమవుతాయి. ఇందుకుగాను రోసా నుంచి ఆర్థిక సహకారాన్ని పొందే విషయంలోనూ వర్క్ షాప్ నిర్వహణలోనూ డాక్టర్ గుమ్మడి నరేష్ కు అన్ని రకాలుగా సహకరించామన్నారు. కార్యక్రమం భవిష్యత్తులో మరోసారి తలపెట్టే స్టాటిస్టిక్స్ ప్రోగ్రాం కూడా ఆర్థిక సహకారాన్ని అందిస్తానని ప్రొఫెసర్ బాలభాస్కర్ అర్థశాస్త్ర విభాగం డాక్టర్ నరేష్ కు హామీ ఇచ్చారు. కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లు పెంచుకోవడంలోనూ విద్యార్థుల ఉత్తీర్ణతను పెంపొందించడంలోనూ మరింత దృష్టి పెట్టాలన్నారు. అలాగే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి పనితీరు గురించి మరింత ప్రశంసలు కురిపించారు. భీమార్జును రెడ్డి సారధ్యంలో కళాశాల మరింత అభివృద్ధి చెందాలని ప్రొఫెసర్ బాలభాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. అర్థశాస్త్ర విభాగం తలపెట్టిన క్వాంటిటీటివ్ మెథడ్స్ వర్క్ షాప్ కు సంబంధించి పార్టిసిపెంట్స్ ను కూడ ప్రశంసించడం జరిగింది.



తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జాయింట్ డైరెక్టర్ బాల భాస్కర్ అధ్యక్ష ఉపన్యాసాన్ని గురించి వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ బాల భాస్కర్ లాంటి జెడి విద్య అనుభవంతో పాటు పరిపాలన అనుభవమున్న వ్యక్తి కావడం అధ్యాపకుల మనసులో కళాశాలల్లో ఉన్న సమస్యల పైన స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తి జెడిగా ఉండడం ద్వారా అధ్యాపకుల సమస్యలను సులభంగా పరిష్కరించే అవకాశం దొరికిందని ప్రభుత్వ కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న వర్క్ షాప్ కు చీఫ్ గెస్ట్ గా విచ్చేసి వర్క్ షాప్ పార్టిసిపెంట్స్ తో పాటు వర్క్ షాప్ జరుగుతున్న విధానాన్ని అభినందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒక ఉన్నత విద్య ఆఫీసర్ బ్లెస్సింగ్స్ దొరకడం పూర్వజన్మ సుకృతమని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భీమార్జునా రెడ్డి మాట్లాడుతూ జాయింట్ డైరెక్టర్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టడమే కాకుండా కళాశాల అడ్మిషన్స్ మరింత పెంచి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచి కళాశాలను ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బాల భాస్కర్ హామీ ఇచ్చారు. వర్క్ షాప్ నిర్వాహకుడు డాక్టర్ గుమ్మడి నరేష్ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి, క్వాంటిటీ టు మెథడ్స్ పార్టిసిపెంట్స్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం ఈ 22న చెన్నైలో భారీ బహిరంగ సభ...

**సామాజిక ఉద్యమ నేత బత్తుల వెంకన్న పిలుపు....**




**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** ప్రపంచ శాంతి దూత,ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నాయకత్వంలో ఈనెల 22న చెన్నైలో జరగబోయే భారీ బహిరంగను జయప్రదం చేయాలని సామాజిక ఉద్యమ నేత బత్తుల వెంకన్న పిలుపు నిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సోదరభావం పెరిగి ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకునేందుకు ఈ భారీ బహిరంగ సభని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 200 దేశాల ప్రతినిధుల సహకారంతో నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకి దేశ నలుమూలల నుండి జనం తరలి రావాలని కోరారు.ప్రస్తుత సమాజంలో ప్రపంచ దేశాల మధ్య ఆదిపత్యం కోసం,వనరుల దోపిడీ కోసం నిత్యం ఏదో ఓ కారణాన్ని చూపుతూ యుద్ధం కొనసాగుంచే ప్రక్రియను కొన్ని దేశాలు మానుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల కాలంలో ఇరాన్,ఇరాక్,ఆఫ్ఘనిస్తాన్,గాజా తదితర దేశాలలో యుద్ధం కొనసాగినప్పటికీ అగ్ర రాజ్యాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్ తదితర దేశాలు మిన్నకుండడం సరికాదన్నారు.ఆ దేశాలే తమ ఆధిపత్యం కోసం అభివృద్ధికి దూరంగా ఉన్న దేశాల మధ్య ఏదో ఒక గొడవలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.దీనివల్ల పరస్పర దేశాల మధ్య సోదర భావం తగ్గిపోయి,ఒక దేశంపై మరొక దేశం ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి పెరిగి యుద్ధాలకు దారి తీస్తుందన్నారు. దీనితో ఎంతోమంది సామాన్యులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా తెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ పాల్ సహృదయంతో ప్రపంచ దేశాల మధ్య నెలకొంటున్న యుద్ధ వాతావరణాన్ని నివారించాలనే పట్టుదలతో ప్రపంచ దేశాల ప్రతినిధులతో మాట్లాడి,ప్రపంచ శాంతిని నెలకొల్పేలా ప్రయత్నం చేస్తున్నారని వివరించారు.ఈ ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో భారతదేశం ఎల్లప్పుడు ముందుంటుందని కేఏ పాల్ పలు సందర్భాల్లో వెల్లడించినట్లు స్పష్టం చేశారు.అందుకోసం ఈనెల 22న చెన్నై నగరంలోని వైఎంసిఏ నందనవనంలో తలపెట్టబోయే భారీ బహిరంగ సభకి ప్రపంచ నలుమూలల నుండి లక్షలాది మంది రానున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రం నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున చెన్నైకి బయలుదేరి ప్రపంచ శాంతిలో తెలంగాణ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సామాజిక ఉద్యమ కారులు నారాయణ,లింగయ్య, నిఖిల్, రమేష్,నాగేశ్వర రావు, అఖిల్, ఉపేందర్,మల్లయ్య,బిక్షం, సైదులు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్‌లో వరంగల్‌కు స్వర్ణం!



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పతకాల వేట కొనసాగిస్తోంది. సైబరాబాద్‌లో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా శుక్రవారం జరిగిన టేబుల్ టెన్నిస్ ఓపెన్ కేటగిరీలో కానిస్టేబుల్ తులసీదాస్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ప్రత్యర్థులపై పైచేయి సాధించి స్వర్ణ పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పతక విజేతను టీమ్ మేనేజర్‌తో పాటు సహచర క్రీడాకారులు అభినందించారు.

## ఈనెల 26 నుండి 29 వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి
# కళ్యాణ మహోత్సవం ప్రారంభం

**గోడ పత్రిక ఆవిష్కరణలో మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి - పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం( తాళ్ల తిరునాళ్ల) కొమ్మినేపల్లి పండితాపురం భక్త జన బృందం వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ తారీకు గురువారం నుండి 1/3/2026 ఆదివారం వరకు జరుగుతుందని మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన వలసిందిగా మాజీ జడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము వద్ద గురువారం నాడు సర్పంచ్ ధరావత్ అనురాధ ఉప సర్పంచ్ మల్లికార్జునరావు మద్దినేని రమేష్ బాబు ధనియాకుల మాధవరావు ల తో కళ్యాణ మహోత్సవ గోడపత్రికను మల్లి బాబు యాదవ్ లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కొమ్మినేపల్లి పండితాపురం గ్రామంలో దాదాపు 200 ల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రతిష్టించడం జరిగిందని నాటినుండి ప్రతి ఏడాది మహాశివరాత్రి తదనంతరం తొమ్మిదో రోజు నుండి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఈ సందర్భంగా మహా తిరునాళ్ల( జాతర) నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ఖమ్మం వరంగల్ భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని, తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా జరిగితీరుతుందని తెలిపారు.ఈ జాతర లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు ధరావత్ లాలు శీలం పుల్లయ్య తోటకూరి భద్రయ్య వార్డ్ మెంబర్లు దొడ్డ పరమేష్ బానోతు రామచంద్రు బానోతు స్వర్ణ గూగులోత్ భావసింగ్ గ్రామ నాయకులు

పాటిబండ్ల ప్రసాదు ఉప్పుగుండ్ల వీరభద్రం దిండిగల శబరినాథ్ దొడ్డ నాగేశ్వరరావు బండి ఎల్లయ్య జన్నారపు లింగయ్య బత్తుల ఉపేందర్ దొడ్డ వేణు అంబడిపూడి వెంకటయ్య పాటి బాబు కొమ్మిని వెంకన్న దొడ్డ మల్లేశం చల్లా వీరన్న బాధావత్ నాగరాజు బత్తుల వీరబాబు బేతి వెంకటేశ్వర్లు మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం



**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 116 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన రెండో విడత శిక్షణ తరగతులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ప్రభుత్వం మహిళా శక్తికి మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు.

మహిళా సర్పంచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో నిధులు, విధులను పారదర్శకంగా వినియోగిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు.




గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పారదర్శక పాలన ద్వారా రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని సూచించారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.

ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. వినూత్న ఆలోచనలతో పలెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు.

రెండో విడతలో కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, చారకొండ, వంగూరు మండలాలకు చెందిన 116 మంది సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి**



సూర్యాపేట , అక్షిత ప్రతినిధి : శ్రీ సంతోషి మాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార చేసిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా హారతి,అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. శ్రీ సంతోషిమాత దేవాలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించింది. అంతకు ముందు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు నూక వెంకటేశం గుప్త,అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్,ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య,కమిటీ సభ్యులు దేవరశెట్టి సోమయ్య, గోపారపు రాజు,బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు,బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్,కక్కిరేణి పద్మ, తెల్ల పల్లవి,శివ ప్రసాద్,రాచకొండ శ్రీనివాస్,జూలకంటి నాగరాజు, గుండా వెంకన్న,దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రత్యేక పూజలు**

శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రయత్నమే విజయానికి మార్గం

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం/అక్షిత బ్యూరో : ప్రయత్నమే విజయానికి మార్గమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీఎం కప్ – 2025–2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఆర్చేరీ క్రీడ పోటీలను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన 230 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీఎం కప్–2026 రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్పూర్తి పెంపొందుతుందని గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం కూడా ముఖ్యమని తెలిపారు. ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలని అన్నారు.






యువత విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని అదేవిధంగా గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ క్రీడలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడా స్పూర్తితో పాల్గొని కష్టపడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి ఆర్చరీ జిల్లా ప్రెసిడెంట్ సారంగపాణి కార్యదర్శి పుట్టా శంకరయ్య జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి గోంగూర వెంకటేశ్వర్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రామారావు కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ ఇతర కోచ్ లు తల్లితండ్రులు మరియు కోచ్ సాంబమూర్తి పాల్గొన్నారు.

# 22న గురుకుల ప్రవేశ పరీక్ష..

ఆసిఫాబాద్. అక్షిత ప్రతినిధి: ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షను జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గురుకుల సమన్వయ అధికారి శారద గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల ప్రవేశ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఐదవ తరగతికి ఉమ్మడి పరీక్ష, 6,7,8,9 తరగతుల మిగిలిన సీట్ల కోసం ప్రవేశ పరీక్ష ఈనెల 22న ఉదయం 11 గంటల నుండి 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 23 ప్రవేశ పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థులు హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకుని పరీక్ష కేంద్రాలకు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు అందించేందుకు సింగరేణి సంస్థ ముందుకు రావడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** సామాజిక బాధ్యతలు భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు అందించేందుకు సింగరేణి సంస్థ ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో కార్పొరేట్ కంపెనీల బాధ్యతలు భాగంగా సింగరేణి సంస్థ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలలో ఎక్కువ విద్యార్థులు కలిగిన 4 పాఠశాలలకు కంప్యూటర్లు అందజేసే కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ గోలేటి జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి తో కలిసి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కంప్యూటర్లు, ప్రింటర్లు, సిపియు లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలకు కంప్యూటర్లు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనలో సహకారం అందించాలని తెలిపారు. సింగరేణి సంస్థ 11 కంప్యూటర్లు, 11 సిపియులు, 5 ప్రింటర్లు అందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రణాళిక సమన్వయకర్త ఆబిద్ అలీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్. అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్ లో ఈ నెల 17వ తేదీన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో రాణించిన జిల్లా విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆటల పోటీలలో పాల్గొని జిల్లా జట్టు 2వ స్థానం సాధించినందున విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్ షీల్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఇండోర్, అవుట్ డోర్ ఆటల పోటీలలో పాల్గొని జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సాధనలో తమ వంతు పాత్ర పోషించిన ప్రతి ఒక్కరు అభినందనీయులని, మునుముందు జిల్లా పేరును ముందు వరసలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల స్పోర్ట్స్ ఇన్చార్జి శాంతి కుమార్, ఐ ఈ ఆర్ పి లు సతీష్, సుజాత, రమణ, ప్రత్యేక విద్యావేత్త మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నవ శకానికి శ్రీకారం..

**మున్సిపల్ పీఠంపై పెండెం శ్రీలక్ష్మీ రామానంద్**

**ఎమ్మెల్యే దొంతి ఆశీస్సులతో బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్**

**వేద మంత్రాల సాక్షిగా పదవీ బాధ్యతల స్వీకరణ.. కోలాహలంగా మున్సిపల్ కార్యాలయం**

**తొలిరోజే క్షేత్రస్థాయిలో పర్యటన.. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన చైర్‌పర్సన్**




**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నర్సంపేట పురపాలక సంఘం అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్గదర్శకత్వంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్‌గా గంధం నరేందర్ గుప్తా శుక్రవారం పగ్గాలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఎమ్మెల్యే ఆశీస్సులతో పదవులు చేపట్టిన వీరికి పార్టీ శ్రేణులు, పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలికారు.





**అభివృద్ధిలో వివక్ష ఉండదు: చైర్‌పర్సన్**

బాధ్యతల స్వీకరణ అనంతరం చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ.. నర్సంపేటను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రకటించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో 30 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని, ఎక్కడా వివక్షకు తావులేకుండా పారదర్శక పాలన అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

తొలిరోజే ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం..

బాధ్యతలు చేపట్టిన వెంటనే చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీ రామానంద్ క్షేత్రస్థాయి పనుల్లో నిమగ్నమయ్యారు. 19వ వార్డు మార్కండేయ కాలనీలో లబ్ధిదారులు కొంగ రజిత-రాజు దంపతులు నిర్మించుకున్న 'ఇందిరమ్మ ఇల్లు'ను ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే దొంతి చొరవతో నియోజకవర్గంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అనంతరం 17వ వార్డులోని మస్జిదే అబ్దుల్ మతీన్‌లో ముస్లిం మత పెద్దలు చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ నరేందర్ గుప్తాను ఘనంగా సన్మానించారు. పట్టణంలో సర్వమత సామరస్యానికి కృషి చేస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మైనార్టీ నాయకులు మీర్జా మసూద్ అలీ బేగ్, షేక్ షబ్బీర్, అన్వర్, అమీర్, కాంగ్రెస్ నాయకులు రమేష్, బిట్లా మనోహర్, దేవోజ్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్. అక్షిత బ్యూరో:** జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం చింతపల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్య లేకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతంలో బోర్ వెల్ ఏర్పాటు చేసే దిశగా గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వంట సమయంలో సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. డార్మెటరీ గదిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ పకడ్బందీగా నిర్వహించాలని, మూత్రశాలలకు తలుపులు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువల నిర్మాణాలకు అంచనా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. విధుల పట్ల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి మరోసారి ఆలస్యం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయులను మార్చాలని విద్యార్థులు కోరగా ప్రిన్సిపాల్ ను వెంటనే ఇతర ప్రాంతానికి డిప్యూటేషన్ పై పంపించి సీనియర్ ఉపాధ్యాయురాలు రమ్య కు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాధ్యతలను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.